క్లుప్తంగా

గంగాలమ్మతల్లి గుడి నిర్మాణానికి విరాళాలు



గంగాలమ్మతల్లి గుడి నిర్మాణానికి విరాళం అందజేస్తున్న శ్రీనివాసరావు

మునగపాక : మూలపేట గంగాలమ్మతల్లి గుడి నిర్మాణానికి అవసరమయ్యే సాయం అందించేందుకు దాతలు ముందుకొస్తున్నారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా పలువురు దాతలు తమవంతు సాయం అందజేస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం గాజువాకకు చెందిన అలంక శ్రీనివాసరావు, వెంకట పద్మ దంపతులు రూ.10,200 నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

కె.వెంకటాపురంలో క్రికెట్ టోర్నీ



కె.వెంకటాపురంలో క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న అంబేడ్కర్ యూత్ సభ్యులు

కోటవురట్ల : కె.వెంకటాపురంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌ను జైభారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి రమణ, ఏపీఎస్ఆర్టీసీ యూనియన్ నాయకులు కె.నాగేశ్వరరావు, బి.శ్రీను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి బెస్టాఫ్ లక్ చెప్పారు. అంబేడ్కర్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ వరకు క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్లు నిర్వహించనున్నట్టు తెలిపారు. 14వ తేదీన అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని విజేతలకు బహుమతి ప్రదానం చేస్తామని తెలిపారు.


ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



తోటాడలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మునగపాక : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపీఎం కొండమ్మ కోరారు. మునగపాక, తోటాడ సచివాలయాల పరిధిలో ఓటర్లను చైతన్య పరిచేందుకు గాను కళాజాత అలాగే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈనెల 15లోగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ నిలబడేందుకు ఓటు ప్రధాన ఆయుధంగా నిలుస్తుందన్నారు. నీటి వినియోగంపై కూడా అవగాహన కల్పించారు. వెలుగు సీసీలు లలిత, ప్రకాష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి వాసంతి

ఎస్.రాయవరం : ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించి వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవాలని సర్వసిద్ధి పీహెచ్‌సీ వైద్యాధికారి వాసంతి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందని చెప్పారు.

నేడు జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పోటీలు

బుచ్చెయ్యపేట: కేపీ అగ్రహారంలో జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పందెం సోమవారం నిర్వహించనున్నట్లు సర్పంచ్ గోపిశెట్టి శ్రీను తెలిపారు. నూకాలతల్లి పండగ సందర్భంగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఇక్కడ ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన ఎడ్లబళ్ల యజమానులకు వరుసగా రూ.12 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు అందిస్తామన్నారు.

కొత్త అమావాస్య జాతరకు ఆలయాల ముస్తాబు



నూకాంబిక అమ్మవారు



దిమిలిలో నూకాంబిక అమ్మవారు



మునగపాకలో నూకాంబిక అమ్మవారి ఘటాల ఊరేగింపు



కొత్త అమావాస్య వేడుకకు ముస్తాబైన తిమ్మాపురం నూకాంబిక అమ్మవారి ఆలయం

ఎస్.రాయవరం: మండలంలో కొత్త అమావాస్య వేడుకకు నూకాంబిక అమ్మవారి ఆలయాలు ముస్తాబయ్యాయి. తిమ్మాపురం, సర్వసిద్ధి, నీలాద్రిపురం తదితర గ్రామాల్లో అమ్మవారికి జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ గ్రామాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు దర్శనాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధనలు నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్ర పలు సాంస్కృతిక కార్యక్రమాలు , మందుగుండు సామాగ్రి వెలిగించే కార్యక్రమం చేపడుతున్నట్టు చెప్పారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

ఘనంగా నూకాంబిక అమ్మవారి ఘటాల ఊరేగింపు

మునగపాక : మండల కేంద్రంలో ఆదివారం రాత్రి నూకాంబిక అమ్మవారి ఘటాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కొత్త అమావాస్య జాతరలో భాగంగా ఆలయం నుంచి డప్పు వాయిద్యాల నడుమ మహిళలు ఘటాలను పట్టుకొని గ్రామంలోని అన్ని వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మళ్ల రామజగన్నాథం, ఉత్సవ కమిటీ చైర్మన్ మేగి కృష్ణలు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఘటాల ఊరేగింపులో పెద్దలు పాల్గొన్నారు.

దిమిలిలో నూకాంబిక జాతర నేడు

రాంబిల్లి : మండలంలో పలు గ్రామాల్లో సోమవారం నూకాంబిక అమ్మవారి జాతరను నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాజుకోడూరు, వెల్చూరు, కొప్పుగొండుపాలెం, దిమిలి, కట్టుబోలు, మురకాడ, గోకివాడ, పంచదార్ల, అప్పారాయుడుపాలెం తదితర గ్రామాల్లో అమ్మవారి జాతర సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని పసుపు, కుంకుమలు సమర్పించుకొని పూజలు చేయనున్నారు. దాతల విరాళాలతో జాతరను నిర్వహిస్తున్నారు. అమ్మవారి ఆలయాలను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. సీఐ లక్ష్మణరావు గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

'మేమంతా వైఎస్సార్‌సీపీ వెంటే'

- ప్రతి ఇంటికీ సంక్షేమం అందించిన సీఎం జగన్‌కే మా మద్దతు
- కొరుప్రోలులో నినదించిన జనం
- రెట్టింపు ఉత్సాహంతో ఎమ్మెల్యే కంబాల జోగులు ప్రచారం



కొరుప్రోలు ప్రచారంలో దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు



కొరుప్రోలు బీసీ కాలనీలో వృద్ధురాలి ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు

ఎస్.రాయవరం : ఎటువంటి అవినీతికి తావులేకుండా ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పాయకరావుపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. కొరుప్రోలు గ్రామంలో ఆదివారం జోరుగా హుషారుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లిన కంబాల జోగులకు మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. జగన్‌బాబు ప్రతి ఇంటికి మేలు చేశారు బాబూ, మేము ఆ బాబుని మరరచిపోలేము. పేదోడికి పది రూపాయలు వచ్చాయంటే జగన్‌బాబు దయేనని సమాధానం ఇస్తూ మా ఓట్లు ఫ్యాన్లు గుర్తుకి వేస్తామని ప్రజలు చెప్పడంతో ఎమ్మెల్యే రెట్టింపు ఉత్సాహంతో ప్రచారం కొనసాగించారు. అవ్వా తాతలను, దివ్యాంగులను పలకరించుకుంటూ మరళా సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలి, పింఛను నగదు ఇంటికి తీసుకువచ్చేలా చేసుకోవాలని చెబుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, కొరుప్రోలు పీఏసీఎస్ చైర్‌పర్సన్ చేకూరి రామచంద్రరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు కోరా జగదీష్, కోరెడ్డి సుబ్బారావు, యరమాటి సూర్యప్రకాష్, జానకి వెంకన్న, అంగా నారాయణరావు, చేకూరి అశోక్, పోలినాటి రాజు, పోలవరపు సత్యనారాయణ, నక్కా నాగేశ్వరరావు, సర్పంచ్‌లు మైలపల్లి శ్రీనివాసరావు, కర్రి సత్యనారాయణ, ఎంపీటీసీ కేసుబోయిన వెంకటలక్ష్మి, బొలిశెట్టి శారదా కుమారి, చొప్పా రాజు, అద్దేపల్లి నూకునాయుడు, బొజ్జన్న, శ్రీరామ్‌శెట్టి, రామకృష్ణరాజు, గుర్రం నానాజీ, వెలగా శ్రీను, మణిరాజు, మధువర్మ, కొమ్ము జగదీష్ , యల్లపు నాగు పాల్గొన్నారు.

మహిళల మద్దతు జగనన్నకే

- పెట్టుగోళ్లపల్లిలో వైఎస్సార్‌సీపీ విస్తృత ప్రచారం



పెట్టుగోళ్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో శారదాకుమారి



వ్యవసాయ పనులకు వెళుతున్న మహిళను ఓటు అభ్యర్థిస్తున్న శారదాకుమారి, ఎంపీపీ, జెడ్పీటీసీలు

ఎస్.రాయవరం : మహిళల పేరిట జగన్‌మోహన్ రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ గుర్తుకు తెచ్చుకుని ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులును గెలిపించాలని మండల మహిళా నాయకులు, మాజీ ఎంపీపీ , చినగుమ్ములూరు ఎంపీటీసీ బొలిశెట్టి శారదాకుమారి అన్నారు. పెట్టుగోళ్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కంబాల జోగులుకి మద్దతుగా ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మా..చెల్లి.. అక్కా..తమ్ముడూ అన్నా అంటూ ఎన్నికలు వచ్చేశాయి.. మళ్లీ జగనన్న ప్రభుత్వం తెచ్చుకోవాలి మీ మద్దతు ఇవ్వండి..అని కోరగా , మేమంతా జగన్‌బాబు వల్ల లబ్ధిపొందాము.. ఎంతమంది నాయకులు వచ్చినా మా వైపు చూసిన వారు లేరు. జగనన్న పరిపాలనలో మా పేదలందరికీ న్యాయం జరిగింది. సంక్షేమ పథకాలతో పాటు, సొంత ఇళ్లు, పథకాలు ఇచ్చారు...ఫ్యాను గుర్తుకే మా ఓటు అంటూ జనం ముక్తకంఠంతో చెప్పడంతో మరింత ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీటీసీ చొప్పా సత్యసూరి విజయ్‌కుమారి, మాజీ సర్పంచ్ వియ్యపు సత్యమాధవి, వైఎస్సార్‌సీపీ నాయకులు వియ్యపు వరహాలరావు, చొప్పా రాజు, సకురు రమణ, వియ్యపు చినరమణ, సకురు రాజేష్, కొల్లు సత్యారావు, అల్లు వెంకటేశ్వర్లు, అల్లు ఏసుబాబు పాల్గొన్నారు.

11న మత్స్యనారాయణస్వామి జయంత్యుత్సవాలు



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మత్స్యకార నాయకులు

రాంబిల్లి : మత్స్య నారాయణస్వామి జయంతి వేడుకల గోడపత్రికను మత్స్యకార నాయకులు రాంబిల్లిలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ నెల 11న వాడనర్సాపురం, కొత్తపట్నం, వెంకయ్యపాలెం, లోవపాలెం, వాడపాలెం, గజిరెడ్డిపాలెం గ్రామాల్లో మత్స్య నారాయణస్వామి జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్టు నిర్వాహకులు మహేష్, గురునాథరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాయల ఎర్రయ్య, చోడిపిల్లి సత్యనారాయణ, సూరాడ నూకరాజు పాల్గొన్నారు.

123 మందికి ఉచిత కంటి పరీక్షలు



మునగపాకలో కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

మునగపాక : మునగపాక నందీశ్వర తులసీ కళావేదికపై ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మునగపాకకు చెందిన గోపి సెల్ పాయింట్ అధినేత వెలగా గోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో నేత్ర వైద్యాధికారి శరగడం భానుకుమారి వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి పరీక్షలు అందరికీ అవసరమని, ఇటువంటి శిబిరాలను నిర్వహించడం ద్వారా పేద రోగులకు మేలు జరుగుతుందని అన్నారు. డాక్టర్ భానుకుమారి మాట్లాడుతూ కంటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి ఇబ్బంది అనిపించినా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. ఐకేర్ సెంటర్ సహకారంతో నిర్వహించిన శిబిరంలో 123కి మంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వెలగా శ్రీనివాసరావు, వెలగా లిఖేష్ పాల్గొన్నారు.

సాంబశివుని ఆలయంలో ప్రత్యేక పూజలు



సాంబశివున్ని దర్శించుకుంటున్న భక్తులు

మునగపాక : మునగపాకలో ఆదివారం రాత్రి సాంబశివుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల సాంబశివుని ఆలయంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా పుష్పంజలి కార్యక్రమం సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంబశివున్ని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు.

వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే అన్ని వర్గాలకూ మేలు



మునగపాకలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

మునగపాక : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి కోరారు. మునగపాకలో ఆదివారం రాత్రి వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరిందన్నారు. గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ తరపున ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న బూడి ముత్యాలనాయుడు, యు.వి.రమణమూర్తిరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ పొలిమేర గణేష్, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, బోడకుర్తి గణేష్, పార్టీ నేతలు ఆడారి కాశీబాబు, పిల్లి అప్పారావు, బొడ్డేడ మహేష్, ఆడారి సంతోష్‌కుమార్, పీలా సూరిబాబు, జగ్గు, కాండ్రేగుల శ్రీనివాసరావు, భాస్కరరావు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వేంపాడు నూకాలమ్మ పండగ



దోసలపాడులో అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు

నక్కపల్లి : మండలంలో వేంపాడు గ్రామదేవత నూకాలమ్మ పండగను గ్రామస్తులు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వేంపాడు, కొత్తూరు, నెల్లిపూడి, ఉద్దండపురం తదితర గ్రామాల నుంచి వేలాది మంది తరలి వచ్చి అమ్మవారికి కానుకలు మొక్కుబడులు సమర్పించుకున్నారు. కమిటీ వారు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. ప్రతి ఏటా వేంపాడు నూకాలమ్మ పండగను కొత్త అమావాస్య ముందు రోజున అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు, విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

దోసలపాడులో బోనాలు

దోసలపాడులో అమ్మవారికి దోసలపాడు, చీడిక, కొత్తూరు గ్రామాలకు చెందిన మహిళలు బోనాలు సమర్పించారు. వందలాది మంది మహిళలు పొలాల గట్లపైనుంచి నెత్తిన బోనాలు పెట్టుకుని నడిచిరావడం ప్రత్యేకతను సంతరించుకుంది.

దేవవరంలో జాతర

దేవవరం గ్రామంలో నూకాలమ్మ జాతర ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని తెల్లవార్లూ గ్రామంలో డప్పులు తీన్మార్ డాన్సులు, శక్తివేషాలు నేల వేషాలతో ఊరేగించారు. తెల్లవార్లూ సంబరం నిర్వహించారు. ఈ జాతరను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా తరలివచ్చారు.



వేంపాడులో అమ్మవారికి మొక్కులు సమర్పించుకుంటున్న భక్తులు



క్యూలైన్లో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

కరాటే విద్యార్థులకు బెల్ట్స్ ప్రదానం



బెల్ట్స్ పొందిన విద్యార్థులతో ముఖ్య అతిథులు

నర్సీపట్నం: ఆర్ఫీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో ఎంపికైన విద్యార్థులకు గ్రేడింగ్స్ ఇచ్చారు. ఎల్లో బెల్ట్ -11 మందికి, ఆరెంజ్ బెల్ట్ -4, గ్రీన్ బెల్ట్ -3, బ్రౌన్ -1, ప్యూర్‌పల్ బెల్ట్ -1 చొప్పున కేటాయించారు. బెల్ట్స్, సర్టిఫికెట్లను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెలగా నారాయణ రావు, బంగార్రాజు విద్యార్థులకు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కోచ్ రామోజీ ప్రసాద్, నాగజ్యోతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అనకాపల్లి ఎంపీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు



డిప్యూటీ సీఎం బూడికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న పెందుర్తి మండల నాయకులు

దేవరాపల్లి: వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు రోజు రోజుకు ప్రజా మద్దతు పెరుగుతోంది. నిత్యం ప్రజా సేవలోనే ఉంటున్న ఆయనకు పలు సామాజిక వర్గాల నేతలు, ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్నారు. అనకాపల్లి, బుచ్చెయ్యపేట, దేవరాపల్లి మండలాలకు చెందిన నాయకులు, ప్రజలు ఆదివారం తారువలో కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజా బలం ముందు, ప్రతిపక్షాల ధన బలం నిలువలేదని వారంతా స్పష్టం చేశారు. స్థానిక సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన ముత్యాలనాయుడును గెలిపించేందుకు అనకాపల్లి పార్లమెంట్ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. అప్పన్నపాలెం సర్పంచ్ రమేష్, కందిపూడి మాజీ సర్పంచ్ నాయుడు, నాయకుడు పి. శ్రీను, రైవాడ నాయకుడు చల్లా నాయుడు, మాజీ ఎంపీటీసీ ఉగ్గిన దేముళ్లు, జీటీపీ సత్యనారాయణ, యువకులు పాల్గొన్నారు.

నూకాంబిక విగ్రహావిష్కరణకు ఆహ్వానం

పెందుర్తి మండలం కోటనరవ గ్రామం, 88వ వార్డులో గౌరీ వినాయక యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగే నూకాంబిక జీర్ణోద్ధరణ సహిత విగ్రహావిష్కరణ మహోత్సవానికి డిప్యూటీ సీఎం బూడిని సంఘ నాయకులు ఆహ్వానించారు. ఆయన్ను సత్కరించి ఆహ్వాన పత్రిక అందజేశారు.

భజన బృందాల గురువులకు ఘన సన్మానం



హిమాలయ స్వామి నుంచి సన్మానం పొందుతున్న శ్రీనివాసరావు

మాడుగుల రూరల్: అన్నమయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం పల్నాడు జిల్లా వినుకొండలో రాష్ట్ర స్థాయి భజన బృందాల గురువులకు ఘన సన్మానం చేశారు. వీరితోపాటు మండలంలో వి.వి.అగ్రహారం గ్రామానికి చెందిన మోదకొండమ్మ భజన బృందం గురువు పాలకుర్తి శ్రీనివాసరావుతోపాటు దేవరాపల్లి మండలం వాకపల్లికి చెందిన భజన గురువులు కోట్యాడ సన్యాసి నాయుడు, గెంజి సత్తిబాబు సన్మానం పొందారు. వినుకొండ శాంతి ఆశ్రమ ట్రస్టు, తిరుపతి అన్నమయ్య జానపద కళాక్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో విఠంరాజుపల్లి సాయి బృందావనం(చిన్న షిర్డీ)లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా సనాతన ధర్మ పరిరక్షణ కోసం అంతరించిపోతున్న కళలను పునరుద్ధరించడానికి కృషి చేస్తున్న భజన కళాకారుల బృందాల గురువులకు హిమాలయ గురువు, అన్నమయ్య జానపద కళాక్షేత్ర పీఠాధిపతి విజయశంకర స్వామివారు ఘనంగా సత్కరించారు.

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం



ఓటు హక్కు ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

దేవరాపల్లి: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధమని వెలుగు ఏపీఎం ఎస్. ప్రభాకర్ తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం దేవరాపల్లి, కాశీపురం గ్రామాల్లో ఓటర్స్ ఎడ్యుకేషన్, ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ వారి ఆధ్వర్యంలో ఓటు హక్కు ఆవశ్యకతపై కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ రోజు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు తదితర వివరాల కోసం 1950 నంబర్‌ను సంప్రదించాలని ప్రజలకు వివరించారు. జలమే మూలం జగత్ సృష్టిలో అనే నినాదంతో నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని, తాగునీటి ఆవశ్యకతను వివరించారు. వెలుగు సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.